ChimataMusic.com
Patha Patala Parnasala

# చరణకింకిణులు ఘల్లుఘల్లుమన

చిత్రం: చెల్లెలి కాపురం (1971)

పాడినవారు: బాలు

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: సి. నారాయణరెడ్డి

---

పల్లవి:

చరణకింకిణులు ఘల్లుఘల్లుమన

కరకంకణములు గలగలాడగా

హుహ్హుహ్హా.. అడుగులందు కలహంసలాడగా

నడుములో తరంగమ్ములూగగా

వినీల గజభర.. విలాస బంధుర.. తనూలతిక చంచలించిపోగా

ChimataMusic.com
Patha Patala Parnasala

ఆడవే మయూరీ.. నటనమాడవే మయూరీ

నీ కులుకును గని నా పలుకు విరియ.. నీ నటనలు గని నవకవిత వెలయగా

ఆడవే మయూరీ.. నటనమాడవే మయూరీ

ఆడవే మయూరీ..

చరణం 1:

అది యమునా సుందర తీరము.. అది రమణీయ బృందావనము

అది విరిసిన పున్నమి వెన్నెల.. అది వీచిన తెమ్మెర ఊయల

అది చల్లని సైకత వేదిక.. అట సాగెను విరహిణి రాధిక

అది రాధ మనసులో మాధవుడూదిన రసమయ మురళీ గీతిక

ఆడవే మయూరీ.. నటనమాడవే మయూరీ

నా పలుకులకెనయెడు హు.. కులుకు చూపి.. నా కవితకు సరియగు నటన చూపి..

ఇక ఆడవే మయూరీ.. నటనమాడవే మయూరీ

<u>చరణం 2:</u>

ఫాలనేత్ర సంప్రభత జ్వాలలు ప్రసవశరుని దహియించగా

పతిని గోలు పడి రతీదేవి దుఖితమతియై రోదించగా

హిమగిరీంద్ర శిఖరాగ్ర తాండవ ప్రమధ గణము కనిపించగా

ప్రమదనాద కర పంకజ భ్రాంకృత ఢమరుధ్వని వినిపించగా

ప్రళయ కరళ సంకలిత భయంకర జలదరార్భటుల.. జలిత దిక్కటుల.. జహిత దిక్కరుల.. వికృత ఘీంకృతుల.. సహస్రఫణ సంచలిత భూభృత్కృతుల

కనులలోన.. కనుబొమలలోన.. అధరమ్ములోన.. వదనమ్ములోన

కనులలోన.. కనుబొమలలోన.. అధరమ్ములోన.. వదనమ్ములోన

గళసీమలోన.. కటిసీమలోన.. కరయుగములోన.. పదయుగములోన

నీ తనువులోని అణువణువులోన.. అనంత విధముల అభినయించి.. ఇక ఆడవే.. ఆడవే.. ఆడవే

ChimataMusic.com
Patha Patala Parnasala